ఎక్కుపెట్టిన ఈ సంఘాలకూ, వ్యక్తులకూ అందరికీ మేం విప్లవాభినందనలు తెలుపుతున్నాం.

బస్తర్ ప్రాంతానికి రావాలని, పోరాడుతున్న బస్తర్ ప్రజలకు అండగా నిలవాలని మేం దేశంలోని కార్మికకర్షకులకూ, విద్యార్థులకూ, మేధావులకూ, రచయితలకూ, విలేకరులకూ, మీడియామిత్రులకూ, మానవహక్కుల సంఘాలకూ, ఆదివాసీ సంఘాలకూ, ఆదివాసుల హితోభిలాషులకూ విజ్ఞప్తి చేస్తున్నాం. వాళ్లపై జరుగుతున్న బీభత్సాన్నీ, జులుంనూ ఖండించాలని కోరుతున్నాం. ఈ ప్రాంతాల్ని పర్యటించి ఇక్కడి వాస్తవాలను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రపంచానికంతా తెలియజెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాం. వాళ్లపై జరుగుతున్న అత్యాచారాలకు బాధ్యులైన నేరస్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేయాల్సిందిగా కోరుతున్నాం. వాళ్ల కష్టాలకూ, కన్నీళ్లకూ సంఘీభావంగా నిలవాలని కోరుతున్నాం. వాళ్లకు సహాయం అందించడానికి ముందుకు రావాలనీ, వాళ్లకు అండదండగా నిలవాలనీ కోరుతున్నాం.

- ★ **దేశ ప్రజలకు వ్యతిరేకంగా సాగుతున్న కార్పొరేట్ వర్గాల అన్యాయమైన యుద్ధం 'ఆపరేషన్ గ్రీన్‌హంట్'ను వెంటనే ఆపెయ్యాలి!**
- ★ **బస్తర్ ప్రాంతం నుండి అర్ధసైనిక బలగాలన్నిటినీ వాపసు పంపాలి! ఎస్‌టీఎఫ్, కోయ కమెండో, ఎస్‌పీవోల నియామకాన్ని నిలిపివెయ్యాలి!**
- ★ **చింతల్‌నార్ ప్రాంతంలో ప్రభుత్వ సాయుధ బలగాలు పాల్పడిన అత్యాచారాలకు బాధ్యులైన కేంద్ర హోంమంత్రి చిదంబరం, ముఖ్యమంత్రి రమన్‌సింగ్, ఛత్తీస్‌గఢ్ హోంమంత్రి నన్‌కీరాం కంవర్, డీజీపీ విశ్వరంజన్, బస్తర్ ఐజీ లాంగ్‌కుమేర్, డీఐజీ కల్లూరిలను శిక్షించాలి!**
- ★ **బస్తర్ ప్రాంతంలో కార్పొరేట్ సంస్థలతో చేసుకున్న ఎంవోయూలన్నిటినీ రద్దు చేయాలి! బస్తర్ నేల నుండి కార్పొరేట్ సంస్థలన్నిటినీ తరిమికొట్టాలి!**
- ★ **దండకారణ్య ప్రజల న్యాయమైన పోరాటాలకు మద్దతునివ్వండి!**
- ★ **జల్-జంగల్-జమీన్ పై ఆదివాసులదే అధికారం!**
- ★ **భారత నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి!**

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

*మే 1, 2011* దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ



# చింతల్‌నార్ ప్రాంతంలో ప్రభుత్వ బలగాల బీభత్సకాండ - 'ఆపరేషన్ గ్రీన్‌హంట్' రెండో దశ ప్రారంభం



ధ్వంసమైన తన ఇంటి శకలాల మధ్య నిలబడిన ఓ ఆదివాసీ

## భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
## దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ

# చింతల్‌నార్ ప్రాంతంలో ప్రభుత్వ బలగాల బీభత్సకాండ – 'ఆపరేషన్ గ్రీన్‌హంట్' రెండో దశ ప్రారంభం

2011 మార్చ్ 11 నుండి 16 తేదీల మధ్య ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ బస్తర్ (దంతెవాడ జిల్లా), కొంట తాలూకా కిందకు వచ్చే చింతల్‌నార్ ప్రాంతంలో ఆదివాసులపై ప్రభుత్వ సాయుధ బలగాలు మరోసారి ఫాసిస్టు దాడికి పాల్పడ్డాయి. ఈ దాడి కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు గత ఏడాదిన్నర కాలంగా దేశంలోని పలు ప్రాంతాల్లో సాగిస్తున్న ఆపరేషన్ గ్రీన్‌హంట్‌లో భాగం. గ్రీన్‌హంట్‌కు సోనియా–మన్మోహన్‌సింగ్–చిదంబరం ముఠా నాయకత్వం వహిస్తున్నదన్న విషయం విదితమే. ఈ దాడికి పథకరచన చేసింది కేంద్ర హోంమంత్రి చిదంబరం, ఛత్తీస్‌గఢ్ యూనిఫైడ్ కమాండ్‌కు కమాండర్–ఇన్–చీఫ్‌గా వ్యవహరిస్తున్న రమన్‌సింగ్‌లు కాగా, దీనికి తుదిరూపం ఇచ్చింది ఛత్తీస్‌గఢ్ డీజీపీ విశ్వరంజన్, సీఆర్‌పీఎఫ్ డీజీపీ విజయ్‌కుమార్‌లు. దీన్ని అమలు చేయించే బాధ్యత బస్తర్ ఐజీ లాంగ్‌కుమేర్, దంతెవాడ ఎస్ఎస్‌పీ కల్లూరి భుజస్కంధాలపై పెట్టారు! బస్తర్ ప్రాంతంలో ప్రభుత్వ సాయుధ బలగాలు గ్రామాలను కాల్చివెయ్యడం, ప్రజలను విచ్చలవిడిగా చంపడం, దోచుకోవడం, మహిళలపై సామూహిక అత్యాచారాలకు పాల్పడడం కొత్త విషయమేమీ కానప్పటికీ ఈ దాడి తీవ్రత, దీని మూలంగా జరిగిన నష్టం చాలా ఎక్కువ.

ఈ ప్రాంతంలోని నాలుగు గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్‌కు చెందిన కోబ్రా బలగాలు, ఎస్‌టీఎఫ్, కోయ కమెండోలు, ఎస్‌పీవోలు భారీ విధ్వంసానికి పాల్పడ్డారు. వరుసగా ఆరు రోజుల పాటు బీభత్సకాండను కొనసాగించారు. ఈ బర్బర దాడికి లక్ష్యంగా చింతల్‌నార్ పోలీసు క్యాంపుకు 15 కిలోమీటర్ల పరిధిలోని నాలుగు గ్రామాలను – మొర్‌పల్లి (మొర్రం), పులాన్‌పాడు (పుల్లుం), తిమ్మాపురం (తింపురం), తాడిమెట్ల గ్రామాలను ఎంచుకున్నారు. చట్టాన్ని రక్షించేవాళ్లమని చెప్పుకునే ఈ మూకలు మొర్‌పల్లిలో 37, తిమ్మాపురంలో 56, తాడిమెట్లలో 207 – మొత్తం దాదాపు 300 ఇండ్లను కాలబెట్టాయి. వందలాది కోళ్లను, మేకలను, ఇతర పెంపుడు జంతువుల్ని ఎత్తుకెళ్లారు, కోసుకొని తిన్నారు. మొత్తం ముగ్గురు వ్యక్తులను – మాడివి శూల, బాడ్సె భీమ, మాను యాదవ్‌లను హత్య చేశారు. మాడివి హంద, మాడివి ఆయిత అనే ఇద్దరు ఆదివాసులను మాయం చేశారు. ఆరుగురు మహిళలపై లైంగిక అత్యాచారానికి పాల్పడ్డారు. పోలీసులు కొట్టిన దెబ్బల మూలంగా గాయపడిన మహిళల సంఖ్య 31, పురుషుల సంఖ్య 10. ఈ నాలుగు గ్రామాల్లో జరిగిన దోపిడీ, దహనకాండల వల్ల జరిగిన నష్టం ఒక అంచనా ప్రకారం నాలుగు కోట్ల రూపాయలకు పైగా వుంటుంది.



ఎదిరిస్తూ ప్రజలు ఎంతో అనుభవం సంపాదించారు. దాని ఆధారంగా ఇప్పుడు ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ను కూడా ఎదిరిస్తున్నారు. దేశవ్యాప్త బహుముఖ దాడి రూపంలో 'ప్రజలపై సాగుతున్న అన్యాయమైన యుద్ధం' ఇది. దీన్ని ఓడించాలంటే తమ ఆత్మరక్షణా యుద్ధాన్ని తీవ్రతరం చేయడం మినహా ప్రజలకు మరో ప్రత్యామ్నాయం లేదు. విస్తృత, సంఘటిత, సాయుధ, క్రియాశీల ప్రజా ప్రతిఘటన మినహా మరో మార్గం లేదు.

'ప్రజా సైన్యం లేకుండా ప్రజలకుండేదేమీ లేదు' అనే ప్రఖ్యాత మావో సూక్తి నేడు భారతదేశంలో మూలమూలనా ఒక తిరుగులేని సత్యంగా రుజువవుతూ వున్నది. దండకారణ్య ప్రజలు తమ ప్రజా సైన్యం ద్వారానే గత ప్రభుత్వ నిర్బంధ క్యాంపెయిన్లన్నిటినీ ఓడించగలిగారు. తమ ప్రజా సైన్యం అండతోనే ఇక్కడి సహజ సంపదల్ని దోచుకుపోవడం కోసం బడా, విదేశీ పెట్టుబడిదార్లు చేసిన ప్రయత్నాలన్నిటినీ వమ్ము చేయగలిగారు. వాళ్లను పారదోలగలిగారు. అందుకే ఈ ప్రజాసైన్యం (పీఎల్‌జీఏ)లోకి వేల, లక్షల సంఖ్యలో సమీకృతమై ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేయడం ద్వారానే ప్రస్తుత ఫాసిస్టు ప్రభుత్వ దాడిని ఓడించాలని మేం దండకారణ్యంలోని విప్లవ ప్రజానీకానికీ, వివిధ విప్లవ సంఘాల కార్యకర్తలకూ పిలుపునిస్తున్నాం. ప్రజల ప్రాణాలనూ, ఆస్తిపాస్తులనూ కాపాడడం కోసం జాగరూకతతో, దృఢంగా నిలబడాలని మేం పీఎల్‌జీఏ బలగాలకూ, కమాండ్లకూ, ప్రజా మిలిషియా యోధులకూ పిలుపునిస్తున్నాం. ప్రజల్లో బీభత్సాన్ని సృష్టిస్తూ ఇండ్లను కాలబెడ్తూ మన తల్లులనూ, చెల్లెలనూ అవమానిస్తూ, తిట్టడం, కొట్టడం, దోచుకోవడం తదితర దౌర్జన్యాలకు పాల్పడుతున్న కిరాయి సాయుధ బలగాలను – కోబ్రా, కోయ కమెండో, ఎస్‌పీవో, ఎస్‌టీఎఫ్ పేరేదైనప్పటికీ – దెబ్బతీసే, శిక్షించే ఏ చిన్న అవకాశాన్ని కూడా జారవిడవవద్దని కోరుతున్నాం.

## దేశ ప్రజలకూ, ప్రజాస్వామ్య ప్రియులకూ విజ్ఞప్తి

బస్తర్‌లోని లోతట్టు ప్రాంతాల్లో జరిగే సర్కారీ హింస, బీభత్సకాండలకు సంబంధించిన వార్తలు చాలా తక్కువ సందర్భాల్లోనే బైటికి వచ్చాయి. మీడియా దీని పట్ల ఉదాసీన వైఖరినే ప్రదర్శిస్తున్నది. దాని వర్గ స్వభావాన్ని బట్టి చూసినపుడు ఇది అసహజం కూడా ఏమీ కాదు. అయినప్పటికీ మానవహక్కుల కార్యకర్తలు, సంఘాలు, ప్రజాపక్షం వహించే విలేకరులు, మీడియామిత్రులు సవాళ్లనూ, ప్రమాదాలను లెక్కచేయకుండా చింతల్‌నార్ ప్రాంతంలో పర్యటించారు. రాజ్యాన్ని దోషిగా బోనులో నిలబెట్టారు. నిజానిజాల్ని వెలుగులోకి తెచ్చి వార్తల్ని, నిజనిర్ధారణ రిపోర్టుల్ని ప్రచురించారు. రాయపూర్, ఢిల్లీలలో ఈ బీభత్సకాండను ఖండిస్తూ పలు సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వాల నిర్బంధ విధానాల్ని ఖండించారు. దమనకాండతో ప్రజల, ప్రజాపక్షం వహించే వాళ్ల గొంతు నొక్కాలని చేసిన కుట్రలను విఫలం చేశారు. పోరాడే బస్తర్ ప్రజల పక్షం వహిస్తూ తమ గళాలనూ, కలాలనూ

తవ్వకం ప్రారంభించడంతో ప్రజలు వాళ్లను తన్ని తరిమేశారు. భానుప్రతాప్‌పూర్ సమీపంలో చార్‌గాం దగ్గర పాగా వేసిన మైనింగ్ మాఫియాను ప్రజలు తన్ని తరిమేశారు. బస్తర్‌లో మహా వినాశనానికి గేట్లు తెరిచే బోధ్‌ఘాట్ ప్రాజెక్టును ప్రభుత్వం ప్రజల ప్రతిఘటన కారణంగా ప్రారంభించలేకపోతున్నది. ఇంకా కువ్వెమారి, బుధియారీమాడ్‌లలో వున్న సమృద్ధమైన బాక్సైట్ నిల్వల్ని తవ్వి తీసే పనిని ప్రభుత్వం ప్రారంభించలేకపోతున్నది. ఈ ప్రాంతంలో కేవలం 20 హెక్టేర్ల భూమిలో 3 లక్షల టన్నుల బాక్సైట్ వున్నట్టు తేలింది. దీనిపై ప్రత్యేకంగా కుఖ్యాత వేదాంత కంపెనీ కన్నేసి వుంది. ప్రస్తుతం ప్రతిపాదిత రావ్‌ఘాట్ ప్రాజెక్టును కూడా ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. ఎందుకంటే దీని మూలంగా ఒక విశాల ప్రాంతంలో జల్–జంగల్–జమీన్ వినాశం కావడంతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున నిర్వాసితులయ్యే ప్రమాదం వుంది. అందులో భాగమైన రైల్వేలైన్ నిర్మాణం పనులు కూడా ప్రజా ప్రతిఘటన మూలంగా ముందుకు సాగడం లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే బస్తర్ ప్రాంతంలో కార్పొరేట్ దోపిడీదొంగల భారీ 'అభివృద్ధి' బుల్‌డోజర్ ముందుకు సాగలేకపోతున్నది. దీంతో పాలకవర్గాల పాలనాధిపతి రమన్‌సింగ్, వాళ్ల నమ్మకమైన సేవకుడు విశ్వరంజన్ తదితరులంతా వెర్రెత్తిపోయి వున్నారు.

కానీ బస్తర్ ప్రజలు మాత్రం తమ సర్వస్వాన్ని ఒడ్డి ఒక కొత్త చరిత్రను రచిస్తున్నారు. తమ జల్–జంగల్–జమీన్‌ను కాపాడుకోవడం కోసం వాళ్లు తెగించి పోరాడుతున్నారు. నిజమైన ప్రజాస్వామ్యాన్ని స్థాపించడం కోసం, తమ నిజమైన అభివృద్ధికి బాటలు వేసుకోడం కోసం, వుదయిస్తున్న నవ ప్రజాతంత్రాన్ని రక్షించుకోవడం కోసం పోరాడుతున్నారు. దోపిడీపీడకులు చేపట్టిన ప్రతి దాడినీ వీలైన మేరకు ప్రతిఘటిస్తున్నారు. నిత్య నిర్బంధం మధ్యలో సైతం పోరు బావుటానెగురేస్తున్నారు. దోపిడీపీడనలకు, అన్యాయానికి, అవమానాలకు వ్యతిరేకంగా పోరాడడం వాస్తవానికి వాళ్లకు కొత్తేమీ కాదు. బ్రిటిష్ వాళ్ల సమయం నుండి నేటి వరకూ దాదాపు గత 200 ఏళ్లుగా అనేక సార్లు వాళ్లు తిరుగుబాటు జెండానెగురేశారు. ప్రతి సందర్భంలోనూ రాజ్యం వాళ్లపైన నిర్బంధాన్నే ప్రయోగించింది. తెల్లజాతి వలసవాదులైనా, నల్లరంగు దోపిడీదొంగలైనా అణచివేతనే వాళ్లపై ప్రయోగించారు. అయినప్పటికీ బస్తర్‌వాసులు పోరాడుతూనే వున్నారు. న్యాయం కోసం, ఆత్మగౌరవం కోసం, జల్–జంగల్–జమీన్ కోసం. ఈ పోరాటం కేవలం తమకోసమే చేయడం లేదు వాళ్లు. ఈ పోరాటంలో వాళ్లు ఒంటరిగా కూడా లేరు.

## సంఘటిత, విస్తృత, సమరశీల ప్రజా ప్రతిఘటనే ఏకైక మార్గం!

దండకారణ్యంలో దోపిడీ ప్రభుత్వాలు విప్లవోద్యమాన్ని నిర్మూలించే లక్ష్యంతో గత ముప్పయ్యేళ్లలో అనేక సార్లు నిర్బంధ క్యాంపెయిన్లను నడిపాయి. కానీ ప్రజలు తమ రక్తం చిందించి ఈ క్యాంపెయిన్లన్నిటినీ వోడించారు. దాని ఫలితంగా విప్లవోద్యమం వున్నత స్థాయికి అభివృద్ధి చెందగలిగింది. ముఖ్యంగా బస్తర్ ప్రాంతంలో సల్వాజుడుం నిర్బంధ క్యాంపెయిన్‌ను



ఈ దాడిలో వేలాది క్వింటాళ్ల ధాన్యం కాలిబూడిదైంది. దంతెవాడ, బీజాపూర్ జిల్లాల్లో ప్రజలు ముఖ్యంగా 2005 నుండి ఇలాంటి దాడుల నుండి ఆత్మరక్షణా యుద్ధంతో తమను తాము కాపాడుకుంటున్నారు. తమ గ్రామాల్ని, ఇండ్లను, పంటపొలాల్ని, ధాన్యాన్ని కాపాడుకోవడం కోసం రక్తతర్పణ చేస్తున్నారు. అయితే దోపిడీ పాలకవర్గాలు పంటల కోతలు, నూర్పిళ్లు పూర్తయ్యి ధాన్యం ఇళ్లకు చేరిన సమయం చూసి ఒక పథకం ప్రకారమే ఈ తరహా దాడికి పాల్పడ్డారు. ప్రభుత్వ వుద్దేశ్యం స్పష్టమే – తిండి ధాన్యాల్ని కాలబెట్టి ప్రజలు వలస పోయేలా లేదా సరెండర్ అయ్యి నిర్బంధ శిబిరాల్లోకైనా పోయేలా వత్తిడి చేయడం. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయ్యామని చెప్పుకునే ప్రభుత్వాలు ఆదివాసులను క్రూరంగా నిర్వాసితుల్ని చేస్తున్న అనేక పద్ధతుల్లో ఇదొకటి.

ప్రభుత్వ బీభత్సకాండ మార్చ్ 16 వరకే పరిమితం కాలేదు. అది అనేక రూపాల్లో నిరంతరాయంగా కొనసాగింది. ఈ బర్బరత్వానికి సంబంధించిన నిజానిజాల్ని తెలుసుకోవడం కోసం, విచారణ జరపడం కోసం లేదా పీడితులకు సహాయం అందించడం కోసం ఈ ప్రాంతంలో పర్యటించడానికి ప్రయత్నించిన ప్రభుత్వ, ప్రభుత్వేతర వ్యక్తులు కూడా ఈ బీభత్సాన్ని చవిచూడాల్సి వచ్చింది. చాలా పథకం ప్రకారం ఒకసారి 'సల్వాజుడుం' పేరుతో, మరోసారి 'ఆక్రోశితులైన ఆ ప్రాంత ఆదివాసుల' పేరుతో వాళ్లపై దాడులు జరిపించారు. పత్రికా విలేకరులతో దురుసుగా వ్యవహరించడమే కాకుండా వాళ్లపై అబద్ధపు కేసుల్ని కూడా బనాయించారు. కలెక్టర్ ఆర్. ప్రసన్న, డివిజనల్ కమిషనర్ శ్రీనివాసులులను కూడా ఇక్కడికి రాకుండా ఆపేశారు. వాళ్ల వాహనాలపై దాడులు చేశారు. స్వామి అగ్నివేష్ తదితర సామాజిక కార్యకర్తలపై కోడిగుడ్లు, రాళ్లు విసిరారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్యేల బృందం కూడా ఈ 'నిరసన' కారణంగా వెనక్కి పోవల్సి వచ్చింది.

ఒక్క రమన్‌సింగ్‌కు మాత్రమే ఈ ప్రాంతంలోకి అడుగుపెట్టే 'అనుమతి' వుండింది! ఆయనతో పాటు గవర్నర్ శేఖర్ దత్, డీజీపీ విశ్వరంజన్ వగైరాలంతా విచ్చేశారు. తాడిమెట్ల గ్రామానికి చెందిన 'పీడితులుగా చెప్పబడుతున్న వాళ్ల'ను కలవడానికి ఏప్రిల్ 2న వచ్చిన ముఖ్యమంత్రి, గవర్నర్‌లు టీవీ కెమెరాల సమక్షంలో ప్రజల ఫిర్యాదులు విన్న తర్వాత దోషులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే సరిగ్గా వాళ్లు ఈ హామీ ఇస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన మరో గూడెం (టోల)లో దృశ్యం మరో విధంగా వుండింది. రమన్‌సింగ్‌కు 'రక్షణ'గా వచ్చిన ఎస్‌టీఎఫ్, కోయ కమెండో, ఎస్‌పీవో బలగాలకు చెందిన వందలాది సాయుధ గుంపుల్లో ఒకటి ఈ గూడెంలో దాదాపు 20 ఇళ్లలోకి జొరబడి కోళ్లు, మేకలు, నగలు మొదలైన విలువైన సామాన్లను దోచుకోవడమే కాకుండా చాలా మందిని విపరీతంగా కొట్టారు. ఒక మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ గూడెం ఎంత దగ్గరంటే రమన్‌సింగ్ మైక్‌లో ఇస్తున్న వుపన్యాసాన్ని వినగలిగేంత. ఆ తర్వాత రమన్‌సింగ్ బైల్దేరాడు. అతనితో పాటే

ఎస్‌టీఎఫ్, కోయ కమెండో మూకలూ వెళ్లాయి. అంతా బైల్దేరే ముందు తాడిమెట్ల ప్రజలకు మరోసారి 'బుద్ధి' చెప్పి మరీ వెళ్లారు!

## మోర్‌పల్లిలో మొదలైన విధ్వంసరచన

మార్చ్ 11న తెల్లవారక ముందే నాలుగు గంటలకు చింతల్‌నార్ నుండి మోర్‌పల్లికి బైల్దేరాయి సర్కారీ సాయుధ మూకలు. వీళ్లలో 200 మంది కోయ కమెండోలు, 150 మంది కోబ్రా బలగాలకు చెందిన లైసెన్స్‌డ్ హంతకులున్నారు. కోయ కమెండోలంటే సల్వాజుడుం మొదలైన సమయం నుండి, అంటే 2005 నుండి ఎస్‌పీవో (ప్రత్యేక పోలీసు అధికారి) పేరుతో ప్రభుత్వ సాయుధ బలగాలలో భర్తీ అవుతున్న వాళ్ల నుండే ఎంపిక చేసిన వాళ్లతో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక బలగం. రమన్‌సింగ్, విశ్వరంజన్, లాంగ్‌కుమేర్ తదితరులు వీళ్లపై అనేక సార్లు పొగడ్తల జల్లులు కురిపించడమే కాకుండా వీళ్లంటే తమకెంతో గర్వమని కూడా చెప్పుకున్నారు. మరోవైపు సర్వోన్నత న్యాయస్థానమేమో అసలు ఎస్‌పీవో, కోయ కమెండోల నియామకం, శిక్షణల పైననే అభ్యంతరం చెప్పింది. వాస్తవానికి వీళ్లకు జమ్మూ-కాశ్మీర్‌లో రాష్ట్రీయ రైఫిల్స్, అంటే భారత సైన్యంతో, ఆంధ్రప్రదేశ్‌లో గ్రేహౌండ్స్‌తో శిక్షణ ఇప్పించారు. (మూలం - హిందీ పత్రిక ఇండియా టుడే, ఏప్రిల్ 6, 2011) పొద్దున ఆరున్నర గంటల సమయంలో వీళ్లు గ్రామాన్ని నాలుగు వైపుల నుండీ చుట్టుముట్టారు. గ్రామంలోకి ప్రవేశిస్తూనే ఈ ముష్కరులు గాలిలోకి కాల్పులు జరిపారు. ప్రజలంతా ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని చెల్లాచెదురుగా పరుగులు తీశారు. వేగంగా పరుగెత్తలేని వాళ్లు ప్రభుత్వ బలగాల పాశవికతకు గురయ్యారు. చాలా వరకు ముసలి వాళ్లు, మహిళలు వాళ్ల చేతికి చిక్కారు. దాదాపు 35 ఏళ్ల వయసున్న ఏమ్లు మూడె అనే మహిళ తన చెలకలో తునికాకు తెంపుతుండగా ఈ మూకలు ఆమెను కింద పడేసి బట్టలూడదీశారు. తన ఇద్దరు కూతుళ్ల కళ్లెదుటే ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె తన నడుంకు కట్టుకున్న పది వేల రూపాయల్ని



**పోలీసుల దురాగతాలకు నిలువెత్తు సాక్ష్యం!**



స్వాభిమాన్ మంచ్, ఎస్‌పీవో, కోయ కమెండో తదితర ముఠాలు సాగిస్తున్న క్రూరత్వం సల్వాజుడుంతో పోలిస్తే అనేక రెట్లు ఎక్కువ. ఇక ఇప్పుడు సైన్యాన్ని దించడం ప్రారంభమైంది. వాయుసైన్యానికి 'ఆత్మరక్షణార్థం' దాడులు చేసే అధికారం ఇచ్చారు. నారాయణ్‌పూర్ జిల్లాలో సైనిక శిక్షణా స్కూలు ఏర్పాటు కోసం ప్రభుత్వాలు లక్షా 34 వేల ఎకరాల భూమిని (600 నుండి 800 చదరపు కిలోమీటర్లు) ఇవ్వాలని నిర్ణయించాయి. దుర్గ్ జిల్లాలోని నందిని సమీపంలో ఎయిర్‌బేస్ నిర్మాణానికి 350 ఎకరాలకు పైగా భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. బిలాస్‌పూర్‌కు సమీపంలో 1800 ఎకరాల భూమిని తీసుకొని బ్రిగేడ్ హెడ్‌క్వార్టర్స్, ప్రత్యేక బలగాల యూనిట్‌ను నెలకొల్పనున్నారు. రాష్ట్రీయ రైఫిల్స్‌ను దింపడానికి దాదాపుగా నిర్ణయం జరిగినట్టే. అంతే కాకుండా పదుల వేల సంఖ్యలో పోలీసు, పారామిలిటరీ బలగాల్ని మోహరిస్తున్నారు. ఈ చర్యలన్నిటితో బస్తర్ ప్రాంతంలో ప్రజల అస్తిత్వమే ప్రమాదంలో పడుతున్నది. ఆదివాసులను నిర్మూలించి లేదా వాళ్లను తమ నివాస స్థలాల నుండి వెళ్లగొట్టి ఏ వర్గాల 'అభివృద్ధి'ని చేయనున్నారో వూహించడం కష్టమేమీ కాదు.

## ప్రతిఘటనతోనే ఆత్మరక్షణ – బస్తర్ ఇందుకు ఉదాహరణ

బస్తర్ ప్రాంతాన్ని చూసినట్టయితే ఇక్కడ అనేక బడా పెట్టుబడిదారుల, బహుళజాతి కంపెనీల ప్రాజెక్టులు ప్రజల నిరసన కారణంగా అమలుకు నోచుకోకుండా వుండిపోయాయి. రమన్ ప్రభుత్వం జూన్ 2005లో టాటాతో లోహండిగూడలో, ఎస్సార్‌తో భాంసీలో స్టీలు ఫ్యాక్టరీలు తెరవడం కోసం ఎంవోయూలపై సంతకాలు చేసింది. ఈ ఎంవోయూలలో రాసుకున్న షరతులేమిటో ప్రభుత్వం ఈనాటికీ వెల్లడించలేదన్నది వేరే విషయం కాగా, ప్రజల ప్రతిఘటన కారణంగా ఈ ప్రాంతాల్లో ఇప్పటికీ భూముల స్వాధీనం చేసుకోలేకపోయారు. ఈ రెండు ప్లాంటుల్ని నిర్మించడం కోసం ప్రభుత్వం నానా పాట్లు పడుతున్నప్పటికీ కూడా అది సాధ్యం కావడం లేదు. నిర్బంధం, ప్రబోభాలు, అబద్ధాలు, బెదిరింపులు – అన్ని రకాల ఎత్తుగడలను ప్రజలు విఫలం చేసి తమ భూముల్ని కాపాడుకుంటున్నారు. ఉత్తర బస్తర్‌లోని చార్‌గాం ప్రాంతంలో నికో జయస్వాల్ కంపెనీ ఇనుప గనుల్ని తెరవాలని ఎన్నో ఏళ్లుగా ప్రయత్నిస్తున్నప్పటికీ ప్రజల ప్రతిఘటనతో అది సాధ్యం కావడం లేదు. దానికి పక్కనే వున్న హహాలాది గుట్ట మీద ప్రభుత్వం మరో కంపెనీకి గని తవ్వకాల్ని ప్రారంభించే అనుమతి ఇచ్చినప్పటికీ ప్రజల వ్యతిరేకత కారణంగా అది మొదలు కాలేదు.

రాజ్‌నాంద్‌గాం జిల్లాలోని మాన్‌పూర్ ప్రాంతంలో 2008 చివరలో ప్రజలు కదిలి పల్లామాడ్ ఇనుప గనిని బంద్ పెట్టించారు. అప్పటి నుండి దాన్ని తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాలన్నీ ప్రజా ప్రతిఘటన మూలంగా విఫలమయ్యాయి. నారాయణపూర్ జిల్లాలోని ఆమ్‌దాయ్‌మెట్టలో నికో కంపెనీ యాజమాన్యం ప్రజలను మోసం చేసి దొంగతనంగా గని

లేదు. అందుకే, దీన్ని నామరూపాలు లేకుండా చేయాలనే తలంపుతోనే వాళ్లు ఈ దాడిని ప్రారంభించారు.

మరోవైపు, ఇంకొక వాస్తవం ఏంటంటే ఈ తాజా దాడిలో ధ్వంసమైన గ్రామాలన్నీ ప్రజా ప్రభుత్వం, అంటే విప్లవ ప్రజా కమిటీల నాయకత్వంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన గ్రామాలే. ఇక్కడ జనతన సర్కార్‌లు చెరువుల నిర్మాణం చేశాయి. నీటిపారుదల సౌకర్యాలు నెలకొల్పాయి. భూమి లేని వాళ్లకు భూములు పంచాయి. కాబట్టి ఈ గ్రామాలపై ఇంత క్రూరత్వం ప్రదర్శించడానికి తగిన కారణాలే ఇవన్నీ! కాబట్టి ఈ దాడి జరిగింది కేవలం నాలుగు గ్రామాలపై కాదు, ఒక అభివృద్ధి నమూనాపై కూడా. దీనిని బట్టి ఏ 'అభివృద్ధి' నమూనా అమలు కాకపోవడంతో పాలకవర్గాలు వెర్రెత్తిపోతున్నాయో, ఏ నమూనా పురోగమిస్తున్నందుకు అవి ఆందోళన చెందుతున్నాయో స్పష్టంగానే అర్థం చేసుకోవచ్చు.

## పాలకుల 'అభివృద్ధి' నినాదం పచ్చి మోసం!

ముఖ్యంగా ఆపరేషన్ గ్రీన్‌హంట్ మొదలైనప్పటి నుండి దోపిడీ పాలకవర్గాలు, వాళ్ల సోనియా-మన్మోహన్-చిదంబరం ముఠా పదే పదే పాడుతున్న పాటేమిటంటే 'మావోయిస్టులను ఈ ప్రాంతాల నుండి విముక్తి చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి చేస్తాం' అని. అసలు వీళ్లు మాట్లాడుతున్నది బస్తర్‌లో ఎవరి అభివృద్ధి గురించి? ఎటువంటి అభివృద్ధి గురించి? ఒక వెయ్యి మంది ప్రాణాల్ని బలిగొని, కొన్ని లక్షల మందిని నిలువనీడ లేకుండా చేసిన ఫాసిస్టు సల్వాజుడుం ఇప్పుడు ఎస్‌పీవో, కోయ కమెండోలుగా అవతారమెత్తింది. ప్రస్తుతం మా దంతేశ్వరీ



సల్వాజుడుమైనా, ఆపరేషన్ గ్రీన్‌హంటైనా బస్తర్‌లో కనిపించే దృశ్యం ఇదే!



గుంజుకున్నారు. గంగ అనే మరో మహిళపై కూడా ఈ 'భద్రతా' బలగాలు బలాత్కారానికి పాల్పడ్డాయి. అంతే కాకుండా వీళ్లు ఆమె ఒంటి మీద వున్న నగలనూ, ఇంట్లోని విలువైన సామాన్లనూ దోచుకున్నారు. మాడివి భీమె అనే 80 ఏళ్ల వృద్ధురాలిపై కూడా తమ పాశవికతను ప్రదర్శిస్తూ విపరీతంగా కొట్టారు. మరో ముగ్గురు వృద్ధుల్ని కూడా లాఠీలతో విపరీతంగా బాదారు. ఈ గ్రామంలో కనీసం 37 ఇండ్లకు నిప్పు పెట్టారు. ఇళ్లలో వున్న ధాన్యం, బట్టలు, వంట పాత్రలు వగైరా అన్నీ కాలి బూడిదైపోయాయి. ఈ పాశవిక దాడి మొదలైన సమయంలో మాడివి శూల అనే 28 ఏళ్ల గ్రామస్తుడు చింతచెట్టు ఎక్కి చింతకాయలు తెంపుతూ వుండినాడు. ప్రభుత్వ బలగాలు అతన్ని చూస్తూనే చెట్టు పైకి గుళ్ల వర్షం కురిపించాయి. అతన్ని చంపవద్దని అతని భార్య ఉంగె ఎంత మొత్తుకున్నా ఆమె రోదనకు కరిగిపోయేందుకు అక్కడున్నది మనిషితనం వున్నవాళ్లయితే కదా! పైగా ఆ మృగాలు ఆమెపై పడి బట్టలు చింపేసి చంపేస్తామని బెదిరించడంతో ఆమె అక్కడి నుండి పారిపోయింది. శూల శవం చెట్టుపైనే రక్తమోడుతూ వేలాడుతూ వుండిపోయింది. శూల తండ్రి పేరు మాడివి సోమ, తల్లి పేరు పాలి.

ఇలా మొర్‌పల్లి గ్రామం దాదాపు పూర్తిగా ధ్వంసమయ్యింది. కాలబెట్టడానికి ముందు ఈ మూకలు ఇండ్లలోకి జొరబడి డబ్బులు, నగలు, విలువైన సామాన్లు, ఏది దొరికితే అది దోచుకున్నారు. కోళ్లు, మేకల గురించి విడిగా చెప్పాల్సిన పనే లేదు. ఈ బీభత్సకాండ వుదయం 10 గంటల దాకా సాగింది. పోతూ పోతూ వాళ్లు మాడివి గంగా (45), అతని కొడుకు భీమ, కూతురు మాడివి లక్కెలను పట్టుకొని చింతల్‌నార్‌కు తీసుకెళ్లారు. అక్కడ తండ్రీకొడుకుల్ని విడిగా బంధించి వాళ్లను రాత్రంతా కొట్టారు. లక్కె ఒంటిపై వున్న బట్టల్ని లాక్కుని విడి సెల్‌లో బంధించారు. ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. మరుసటి రోజు మొర్‌పల్లి మహిళలు చింతల్‌నార్ వెళ్లి పోలీసులతో కొట్లాడి ఈ ముగ్గురినీ విడిపించుకున్నారు. కానీ మానవత్వం మరిచిన ఖాకీ గూండాలు లక్కె బట్టల్ని తిరిగి ఇవ్వలేదు.

మొర్‌పల్లిపై దాడి వార్త వినగానే చుట్టుపక్కల ప్రాంతాల నుండి పీఎల్‌జీఏ గెరిల్లాలు, ప్రజా మిలిషియా సైనికులు బయల్దేరారు. వాళ్లు పదిన్నర గంటల వరకు గ్రామానికి చేరుకోగలిగారు. అప్పటికే ప్రభుత్వ బలగాలు వెళ్లిపోయాయి. కాలుతున్న ఇండ్లపై నీళ్లు చల్లి వాటిని ఆర్పడానికి ప్రయత్నించారు. ఇండ్లలోంచి ధాన్యాన్ని బైటికి లాగారు. ఈ విధంగా కనీసం 30 క్వింటాళ్ల ధాన్యం కాలిపోకుండా కాపాడారు. పీఎల్‌జీఏ ప్రజాసైనికులను చూసి ప్రజలు కూడా చుట్టుపక్కల అడవుల నుండి గ్రామంలోకి రావడం మొదలైంది. అందరూ కలిసి వీలైన మేరకు సహాయ పనుల్లో పాల్గొన్నారు. పీఎల్‌జీఏ ప్రజల్ని ఓదార్చింది. ధైర్యం చెప్పింది.

మార్చ్ 12న ప్రభుత్వ సాయుధ బలగాలు బైటికి రాలేదు. ఆరోజు వాళ్లకు విశ్రాంతి దినం.

## పులాన్‌పాడుపై దౌర్జన్యకాండ

మళ్లీ 13వ తేదీన ప్రభుత్వ మూకలు పుదయమే చింతల్‌నార్ నుండి బయలుదేరాయి. మొట్టమొదట వాళ్లు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పులాన్‌పాడు గ్రామంపై దాడి చేశారు. వాళ్లను గమనించి చాలా మంది అడవి వైపు పరుగులుదీశారు. దొరికిన వాళ్లను కొట్టి, చాలా ఇండ్లను దోచుకున్నారు. చాలా మంది మహిళలు ఇళ్ల దగ్గరే వుండిపోవడంతో వాళ్లే ఎక్కువగా పోలీసుల హింసకు గురయ్యారు. ఒక మహిళ అత్యాచారానికి గురైంది. ఈ క్రమంలో ప్రజా మిలిషియా టీం ఒకటి ప్రభుత్వ బలగాల్ని ప్రతిఘటించింది. ఇరు పక్షాల మధ్య కొద్ది సేపు కాల్పులు జరిగాయి. ఈ మూకలు విచ్చలవిడిగా జరిపిన కాల్పుల్లో ఇద్దరు గ్రామస్తులు ముచాకి హద్మ (23), మద్కం సోమిడి (28) గాయపడ్డారు. గ్రామం నుండి బయలుదేరే ముందు వాళ్లు బాద్సె భీమ (29), మాను యాదవ్ (28)లను పట్టుకున్నారు. వాళ్లిద్దరినీ చేతులు వెనక్కి విరిచి కట్టేసి తమతో పాటు తీసుకొని తిమ్మాపురం వైపు బయలుదేరారు.

## తిమ్మాపురంలో సాయుధ మూకల విలయ తాండవం

పులాన్‌పాడు గ్రామంలో జరిగిన కాల్పుల శబ్దాల్ని విన్న తర్వాత తిమ్మాపురం గ్రామం ముందుగానే పూర్తిగా ఖాళీ అయ్యింది. రానున్న ప్రమాదాన్ని ముందుగానే వూహించిన ప్రజలంతా అడవుల్లోకి పారిపోయారు. ఈ గ్రామంలో వుండిన దాదాపు 90 ఇండ్లు నిర్మానుష్యమయ్యాయి. దీంతో మరింత రెచ్చిపోయిన ప్రభుత్వ బలగాలు ఇండ్లల్లోకి జొరబడి సామాన్లు కొల్లగొట్టడం ప్రారంభించారు. సైకిళ్లు, రేడియోలు, గడియారాలు, బట్టలు, నగలు మొదలైనవన్నీ దోచుకున్నారు. సాయంత్రం 5 గంటల దాకా ఈ దోపిడీకాండ కొనసాగింది. ఆ తర్వాత వాళ్లు అక్కడి నుండి బోడికెల్ గ్రామానికి బయలుదేరారు. కానీ తోవలో పీఎల్‌జీఏకు చెందిన మరో చిన్న దళం వాళ్లపై మాటు గాచి దాడి చేసింది. అరగంట సేపు జరిగిన కాల్పుల తర్వాత వాళ్ల అడుగులు ముందుకు పడలేదు. ధైర్యం చాలక తిరిగి తిమ్మాపురంకే వచ్చేశారు. రాత్రి అక్కడే పడుకున్నారు. నిర్మానుష్యంగా వున్న ఆ గ్రామంలో దొరికిన కాడికి కోళ్లు, మేకలు



సర్కారీ విధ్వంసానికి సాక్ష్యంగా నిలిచిన మొండిగోడలు!



అంతా కేవలం నాటకమే తప్ప మరేమీ కాదు. దేశంలో కార్మికులపై, రైతులపై, ఆదివాసులపై, దళితులపై, మత మైనారిటీలపై జరుగుతున్న దాడులకు కాంగ్రెస్, బీజేపీలు రెండూ సమానంగా బాధ్యులే. దొందూ దొందే!

## ఇంత హింస ఎందుకోసం?

దేశంలో పాలకవర్గాలు మావోయిస్టు పుద్యమాన్ని తమ నెంబర్ వన్ శత్రువుగా గుర్తించాయి. ఎందుకంటే ఈ పుద్యమం మూలంగా వాళ్ల ప్రజా వ్యతిరేక, సామ్రాజ్యవాద అనుకూల విధానాలకు రాజకీయంగా తీవ్ర ప్రతిఘటన ఎదురవుతున్నది. ప్రత్యేకించి ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థ ఎన్నడూ లేనంత తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకొన్న సమయంలో, దీని నుండి బైట పడేందుకై ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా సహజ వనరులు సమృద్ధిగా వున్న భారతదేశం వంటి వెనుకబడిన దేశాల్లో భారీ సామ్రాజ్యవాద దోపిడీ కొనసాగుతున్న సమయంలో దోపిడీ పాలకులు ఎలాంటి నిరసననూ సహించలేరు. సామ్రాజ్యవాదులు తమ సంక్షోభ భారాన్ని పేద దేశాలపై మోపుతూ వనరుల దోపిడీని తీవ్రం చేస్తున్నారు కాబట్టి ఈ దేశాల దళారీ పాలకులు ఇక్కడ ఎలాంటి సంఘటిత ప్రతిఘటనా పెంపొందకుండా కట్టడి చేయాలని చూస్తున్నారు. భారత దళారీ పాలకవర్గాలు, కేంద్రంలో వాటికి ప్రాతినిధ్యం వహిస్తున్న సోనియా-మన్మోహన్-చిదంబరం ముఠా మావోయిస్టు పుద్యమాన్నే అతి పెద్ద అడ్డంకిగా చూస్తున్నది. మరోవైపు, మావోయిస్టు ఉద్యమం ఫలితంగా దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్ సహా దేశంలోని మరి కొన్ని ప్రాంతాల్లో రూపు దిద్దుకుంటున్న ప్రజల ప్రజాస్వామిక రాజ్యాధికారం కూడా వాళ్లకు ఒక సవాలుగా నిలిచింది. దేశ దోపిడీ పాలకులు ముందుకు తెస్తున్న అభివృద్ధి నమూనాపై ఎల్లెడలా నిరసనలు, విమర్శలు ఎదురవుతున్నాయి. మరోవైపు స్వావలంబన, స్వాతంత్రం, సమానత్వం మొదలైన విలువలపై ఆధారపడిన ఒక ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనా తెర మీదికి వచ్చింది. దేశంలోని అత్యంత దారుణ అణచివేతకు, అమానుష పీడనకు గురవుతున్న ప్రజా రాశులు ముందుకు తెచ్చిన ఈ నమూనా కూడా వాళ్లకు మింగుడు పడడం



కాలి కూలిపోయిన ఒక ఇల్లు

తరలించింది. అన్నిటికన్నా మొదటగా గుర్తించాల్సిన విషయం ఈ బీభత్సకాండ సోనియా–మన్మోహన్‌సింగ్–చిదంబరం ముఠా నాయకత్వంలో సాగుతున్న 'ఆపరేషన్ గ్రీన్‌హంట్' రెండో దశలో భాగమనేది. అది ప్రాతినిధ్యం వహిస్తున్న యూపీఏ ప్రభుత్వంతో పాటు వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు దీన్ని నడిపిస్తున్నాయి.

ప్రధానంగా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఝార్ఖండ్, బీహార్, పశ్చిమ బెంగాల్, ఒడిషా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో సాగుతున్న ఆపరేషన్ గ్రీన్‌హంట్‌లో ఇప్పుడు రెండో దశ మొదలైందని అంటున్నారు. పశ్చిమ బెంగాల్‌లో, ప్రత్యేకించి జంగల్‌మహల్ ప్రాంతంలో సర్కారీ సాయుధ బలగాలు, సీపీఎం గుండా సైన్యమైన హర్మద్ బాహిని సాగిస్తున్న హత్యాకాండలకు, అత్యాచారాలకు అంతే లేకుండా పోతున్నది. ఒడిషాలో కార్పొరేట్ వర్గాల నెంబర్ వన్ దళారీ నవీన్ పట్నాయక్ గత నాలుగు నెలలలోనే 25 మందికి పైగా మావోయిస్టులను, సాధారణ ప్రజలను హత్య చేశాడు. ఝార్ఖండ్‌లో మావోయిస్టు నేతలను హత్య చేసే దుష్ట లక్ష్యంతో వేలాది బలగాలతో దాడులు జరుపుతున్నారు. బీహార్‌లో గూండా గ్యాంగులతో కుమ్మక్కై పోలీసు, పారామిలిటరీ బలగాలు విప్లవకారుల్ని దారుణంగా హత్య చేస్తున్నాయి. మహారాష్ట్రలో ప్రభుత్వం ఒక చేతితో సంస్కరణలు అమలు చేస్తూ, మరో చేత్తో నిర్బంధాన్ని అమలు చేసే విధానాన్ని అనుసరిస్తూ ఫాసిస్టు దాడులకు పాల్పడుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ ప్రజల్ని, మావోయిస్టు నేతల్ని బూటకపు ఎన్‌కౌంటర్లలో హత్య చేసే పచ్చి ఫాసిస్టు విధానాలు అమలవుతూనే వున్నాయి. మావోయిస్టు వుద్యమాన్ని పూర్తిగా అంతం చేశామని చంకలు గుద్దుకుంటూనే ఈ విధానాల్ని మరింత పకడ్బందీగా అమలు చేయడం అక్కడి ప్రత్యేకత. అంతే కాకుండా ప్రత్యేక తెలంగాణ వంటి ప్రజాస్వామిక వుద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రేహౌండ్స్ బలగాలు దక్షిణ బస్తర్, దక్షిణ ఒడిషాలోకి ప్రవేశించి సంయుక్త నిర్బంధ క్యాంపెయిన్లు నడుపుతున్నాయి. అన్ని రాష్ట్రాల మధ్య సమన్వయంతో దాడుల్ని ముమ్మరం చేస్తున్నారు. సంయుక్త ఆపరేషన్స్ రెగ్యులర్‌గా నడిపిస్తున్నారు.

ఈ బీభత్సకర క్యాంపెయిన్‌కు 'సీఈవో'గా వ్యవహరిస్తున్న కేంద్ర హోంమంత్రి చిదంబరం మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో రెగ్యులర్‌గా పర్యటిస్తూ మావోయిస్టు ఉద్యమ అణచివేత క్యాంపెయిన్లను తీవ్రతరం చేయాలని నొక్కి చెబుతూ వుంటాడు. ప్రతి రెండు నెలలకోసారి మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల, పోలీసు–పారామిలిటరీ బలగాల వున్నతాధికారుల సమావేశాలు జరుపుతుంటాడు. ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ సామ్రాజ్యవాదులతో, ప్రత్యేకించి అమెరికాతో కుమ్మక్కయ్యి దేశంలో నయా వుదార విధానాల్ని అమలు చేస్తూ ప్రజాస్వామిక, విప్లవ, జాతీయ విముక్తి వుద్యమాలపై ఫాసిస్టు నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నాడు. కాబట్టి చింతల్‌నార్ సంఘటనలపై విధానసభలో కాంగ్రెస్ చేసిన హంగామా



కోసుకొని విందులు చేసుకున్నారు. తమ పిరికితనాన్ని చాటుకుంటూ రాత్రంతా తుపాకులతో గాలిలోకి కాల్పులు జరిపారు. మోర్టార్ షెల్స్ వేశారు. చీకటిమాటున పీఎల్‌జీఏ తమపై ఎక్కడ దాడి చేస్తుందోనన్న భయం వాళ్లను తెల్లవార్లూ సతాయించింది.

మరుసటి రోజు, అంటే 14వ తేదీ పొద్దున ఐదు గంటల నుండే వాళ్లు గ్రామాన్ని కాలబెట్టడం మొదలుపెట్టారు. వుదయం 9 గంటల దాకా ఈ దహనకాండ కొనసాగింది. ధాన్యం, బట్టలు, వంటపాత్రలు, డబ్బు అన్నీ ఇళ్లల్లో కాలి బూడిదైపోయాయి. ఇండ్లల్లో దాచిపెట్టుకున్న గ్రామస్తులందరి మొత్తం నగదు దాదాపు ఐదు లక్షల రూపాయలు కాలిపోయాయి. వందలాది క్వింటాళ్ల ఆహారధాన్యాలు మాడి మసైపోయాయి. ఇదంతా సాగుతుంటే దాదాపు 200 మంది గ్రామస్తులు – మహిళలు, పిల్లలు సహా పక్కనే వున్న అడవుల్లో తలదాచుకున్నారు. గ్రామం నుండి పైకెగుస్తున్న పొగ వాళ్లకు స్పష్టంగా కనిపిస్తూ వుండింది. పీఎల్‌జీఏ గెరిల్లాలు ప్రజలకు రక్షణగా నిలిచారు. ప్రజల్లోనూ, ప్రజాసైనికుల్లోనూ కసి, కోపం పెల్లుబికాయి. ప్రభుత్వ బలగాలు గ్రామాన్ని కాలబెట్టిన తర్వాత దాదాపు పదిన్నర గంటల సమయంలో బయలుదేరాయి. వాళ్ల మొత్తం సంఖ్య దాదాపు 350 కావడంతో వాళ్ల ఫార్మేషన్ ఒక కిలోమీటర్ పొడవు వ్యాపించింది.

## పీఎల్‌జీఏ ఎదురుదాడి

అవకాశం దొరకగానే పీఎల్‌జీఏ సైనికులు శత్రు ఫార్మేషన్‌లో ముందర నడుస్తున్న వాళ్లపై దాడి చేసారు. ఇందులో ముగ్గురు కోయ కమెండోలు చనిపోగా, మరో తొమ్మిది మంది గాయపడ్డారు. ఆ తర్వాత ఆసుపత్రిలో వీళ్లలో ఒకడు చావడంతో మొత్తం చనిపోయిన వాళ్ల సంఖ్య నాలుగుకు చేరింది. మీడియాలో ఏ 'కోయ కమెండో'ల, 'కోబ్రా'ల వీరత్వం గురించైతే పతాక శీర్షికల్తో పెద్ద పెద్ద వ్యాసాలు రాస్తున్నారో, ఆ 'వీర' బలగాలు పీఎల్‌జీఏ ఆంబుష్ నుండి బైట పడడం కోసం వెర్రిగా పరుగులు తీశాయి. మెరుపు వేగంతో పీఎల్‌జీఏ దాడి మొదలవగానే శత్రు బలగాలు మడమ తిప్పాయి. చనిపోయిన వాళ్ల శవాల్ని తీసుకెళ్లడం కోసం కూడా ఎవరూ ఆగే సాహసం చెయ్యలేదు. ఈ దాడిలో పీఎల్‌జీఏ మూడు ఎస్ఎల్ఆర్‌లు, 270 తూటాలు, మరి కొంత సైనిక సామగ్రిని స్వాధీనం చేసుకుంది. ప్రాణభయంతో పరుగులు తీసే సమయంలో గ్రామస్తుల నుండి దోచుకెళ్తున్న చాలా సామాన్లు వదిలేశారు. వీటిలో నగదు, బ్యాగులు, బంగారం, వెండి నగలు వగైరా విలువైన సామాన్లు వున్నాయి. ఈ ఆస్తులన్నీ మళ్లీ ప్రజల వశమయ్యాయి. దాదాపు గంటంపావు సేపు సాగిన ఈ ఎదురుదాడిలో పీఎల్‌జీఏ వైపున కేవలం ఒకే ఒక్క కామ్రేడ్ – కామ్రేడ్ ముచాకి గంగ (ప్లాటూన్–10 సెక్షన్ డిప్యూటీ కమాండర్) అమరుడయ్యాడు. ఈ పోరాటం గురించి మీడియా ఎంత చెత్తగా వార్తల్ని రాసిందంటే, అది కార్పొరేట్ వర్గాల ప్రచార సాధనమే తప్ప మరేమీ కాదనే వాస్తవం అందరికీ మరోసారి

స్పష్టంగా అర్థమైంది. అనేక జాతీయ, రాష్ట్రీయ దిన, వార, పక్ష, మాస పత్రికలు, టీవీ ఛానళ్లు పీఎల్‌జీఏ వైపు మృతుల సంఖ్యను 20 నుండి 40 వరకు వేర్వేరు విధాలుగా ప్రకటించి నవ్వుల పాలయ్యాయి.

ఇండ్లకు నిప్పు పెట్టడం, మహిళలనూ అశక్తులనూ కొట్టడం, కోళ్లూమేకలను దోచుకొని తినడం, మహిళలపై అత్యాచారాలకు పాల్పడడం, సామాన్లు దోచుకోవడం వంటి అకృత్యాలకు పాల్పడడంలో ఈ 'ప్రాణాలకు తెగించే వాళ్లు' ప్రదర్శించే 'పరాక్రమం' పీఎల్‌జీఏ ఎదురుపడడంతోనే నీరుగారిపోయింది. నిజానికి ప్రతి సందర్భంలోనూ వీళ్ల 'వీరత్వం' ఇలాంటిదే. విచ్చలవిడిగా కాల్పులు జరుపుతూనే పారిపోయిన ఈ బలగాలు మళ్లీ వూరిలోకి వెళ్లిన తర్వాతే వూపిరి పీల్చుకున్నాయి. పీఎల్‌జీఏ ప్రజా సైనికులు వీళ్లను దాదాపు ఒక కిలోమీటర్ దూరం తరిమారు. వాళ్లు వూళ్లో కాలిపోకుండా మిగిలిపోయిన ఇండ్ల గోడల వెనుక కవర్లు తీసుకొని కాల్పులు సాగిస్తూ వుండిపోయారు. అక్కడి నుండి వాళ్లు కొన్ని వేల తూటాల్ని కాల్చారు, డజన్ల కొద్ది మార్టార్ షెల్స్, గ్రెనేడ్స్ విసిరారు. వాళ్లకు రక్షణగా హెలికాప్టర్ల ద్వారా అదనపు బలగాలు రావడం మొదలవడంతో పీఎల్‌జీఏ అక్కడి నుండి వెనక్కి తగ్గాలని నిర్ణయించుకుంది. కామ్రేడ్ ముచాకి గంగ శవాన్ని తీసుకొని గెరిల్లాలు వెనుదిరిగారు. మరుసటి రోజు, మార్చ్ 15న పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజల సమక్షంలో విప్లవ సాంప్రదాయాలతో ఆ అమరవీరుడికి అంత్యక్రియలు జరిపారు. తమను రక్షించే క్రమంలో అసువులు బాసిన తమ బిడ్డకు ప్రజలు చివరి వీడ్కోలు చెప్పి ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ను తప్పక ఓడిస్తామని ప్రతిన బూనారు.

14వ తేదీ రాత్రి ప్రభుత్వ బలగాలు మళ్లీ తిమ్మాపురంలోనే ఆగాయి. రాత్రంతా తూటాలు కాల్చుతూనే గడిపాయి. మరుసటి రోజు వుదయం తాము పులాన్‌పాడు నుండి బందీలుగా పట్టుకొచ్చిన బాడ్సె భీమను ఎస్‌టీఎఫ్, కోయ కమెండోలు గొడ్డలితో నరికి హత్య చేశారు. భీమతో పాటే పట్టుకొచ్చిన మాను యాదవ్‌కు డ్రెస్ తొడిగించి తుపాకీతో కాల్చి చంపారు. భీమ శవాన్ని గ్రామంలోనే పడవేసి మాను యాదవ్ శవాన్ని తమతో తీసుకెళ్లి మావోయిస్టుల దాడిని ఎదిరించే క్రమంలో స్వాధీనం చేసుకున్న మావోయిస్టు శవంగా చూపించారు. బహుమతులు పొందడం కోసం తమ 'విజయానికి' నిదర్శనంగా ఏదైనా ఒక శవం చూపించడం తప్పనిసరైంది వాళ్లకు! బాడ్సె భీమకు భార్య, ఒక చిన్నారి కూతురు వున్నారు. ఆయన తండ్రిపేరు బాడ్సె దేవ, తల్లి పేరు అడ్మె. మాను యాదవ్‌కు కూడా వివాహితుడే. తల్లిదండ్రులు, భార్యతో పాటు ఆయనకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుళ్లున్నారు. అదనపు బలగాల సహాయంతో 15వ తేదీ వుదయం శత్రు బలగాలు పూర్తిగా వెనుదిరిగాయి. పోయే ముందర మరి కొన్ని ఇండ్లకు నిప్పు పెట్టిపోయారు. దాంతో ఈ గ్రామంలో కాలిపోయిన మొత్తం ఇండ్ల సంఖ్య 56 అయ్యింది.



నీటిని తాగాల్సి వస్తున్నది. ఇండ్లను కాలబెట్టినపుడు ఇండ్లలో వున్న ధాన్యం, బట్టలు అన్నీ కాలిపోవడంతో ఆకలితో చనిపోవల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అంతే కాకుండా అనేక రోగాలు ప్రబలిపోతున్నాయి. మహిళల్లో, పిల్లల్లో ఈ సమస్యలు మరింత తీవ్రంగా వున్నాయి. గర్భస్రావం కేసులు పెరిగాయి. ప్రసవం సమయంలో మరణాలు పెరిగాయి. మొత్తంగా చెప్పాలంటే, ప్రభుత్వ హింస కారణంగా ఇక్కడ ప్రజా జీవనం గత చాలా ఏళ్లుగా పూర్తిగా అస్తవ్యస్తమైపోయింది.

వరుసగా ఆరు రోజుల్లో నాలుగు గ్రామాలపై దాడులు చేసి, వాటిలో మూడు గ్రామాల్ని దాదాపు పూర్తిగా విధ్వంసం చేసిన ఈ తాజా సంఘటన ప్రభుత్వ హింస ఎంత తీవ్రంగా సాగుతున్నదో తెలియజేస్తుంది. ముఖ్యంగా జనవరి నెల నుండి ప్రభుత్వ బలగాలు 'ఆపరేషన్ గ్రీన్‌హంట్' రెండో దశగా చెబుతూ ఇలాంటి ఎన్నో బీభత్సకర చర్యలకు పాల్పడుతున్నాయి. ఈ సంఘటన తర్వాత ఇంకా అనేక గ్రామాల్లో దాడులు జరిగాయి. బెల్లంనేంద్ర గ్రామంపై దాడి జరిగింది. కిష్టారం ఏరియాలోని విమలగూడెం గ్రామంపై దాడి జరిగింది. మార్చ్ 23న నారాయణపూర్ జిల్లాలోని కుల్లెనార్ గ్రామం దగ్గర ఒక గెరిల్లా దళంపై వందలాది పోలీసు, పారామిలిటరీ బలగాలు దాడి చేశాయి. ఆ సంఘటనలో రమేష్, ప్రభాకర్ అనే ఇద్దరు కామ్రేడ్స్‌ను సజీవంగా పట్టుకొని తీవ్రమైన చిత్రహింసలు పెట్టి హత్య చేశారు. ఏప్రిల్ 19న నారాయణపూర్ జిల్లాలోని చినారీ గ్రామంలో రజ్జూ సలాం అనే పద్నాలుగేళ్ల అబ్బాయిని క్రూరంగా హత్య చేసి 'ఎన్‌కౌంటర్' కథల్లారు. ఫాసిస్టు రమన్ ప్రభుత్వం ముఖ్యంగా బీజాపూర్, దంతెవాడ జిల్లాలపై దాడుల్ని కేంద్రీకరించగా, బస్తర్, కాంకేర్, నారాయణ్‌పూర్, రాజ్‌నాంద్‌గాం, సర్గూజ, జశ్‌పూర్ జిల్లాలలో దాడుల పరంపరను ఎడతెరపి లేకుండా కొనసాగిస్తున్నది. ఇదే తరహా దాడుల్ని ధమ్‌తరి, రాయపూర్, మహాసముంద్ జిల్లాల్లో కూడా కొనసాగిస్తున్నది.

## కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణి

చింతల్‌నార్ ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ సర్కారీ బీభత్సకాండ సందర్భంగా కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణి మరోసారి స్పష్టంగా రుజువైంది. ఈ ప్రాంతంలో జరిగిన సంఘటనల గురించి దానికి ముందుగానే సమాచారం వున్నప్పటికీ కొన్ని దినపత్రికల్లో దీనికి సంబంధించిన వార్తలు ప్రచురితమయ్యేంత వరకు అది 'నిద్ర నుండి మేల్కొనలేదు'. అసెంబ్లీలో రెండు, మూడు రోజుల పాటు గొడవ చేయడం, ప్రకటనలు జారీ చెయ్యడం వరకే అది పరిమితమైంది కానీ ఆదివాసులపై జరిగిన ఈ ఘోర దమనకాండపై ఏ రకమైన ఆందోళనకూ దిగలేదు. గమనించాల్సిన విషయం ఏంటంటే సరిగ్గా ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ ఈ దాడి గురించి అసెంబ్లీలో గొడవకు దిగినపుడే, ఆంధ్రప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం సంయుక్త నిర్బంధ క్యాంపెయిన్‌లో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ బస్తర్ ప్రాంతానికి గ్రేహౌండ్స్ బలగాల్ని



ఈ ముసలవ్వ పైనా కోయ కమెండోల పరాక్రమం!


చెయ్యడం, మహిళలపై లైంగిక అత్యాచారాలు, బలవంతంగా ఎస్‌పీవో/కోయ కమెండోలుగా భర్తీ చేసుకోవడం, తప్పుడు కేసుల్లో ఇరికించి జైళ్లకు పంపడం – ఇవన్నీ మువ్వన్నెల జెండా నీడలో, 'ప్రజాస్వామ్యం' పేరుతో, 'అభివృద్ధి' పేరుతో ఖాకీ, ఖద్దరు, కాషాయ త్రయం అమలు చేస్తున్నది. జూన్ 2005 నుండి సల్వాజుడుం పేరుతో, ఆగస్టు 2009 నుండి ఆపరేషన్ గ్రీన్‌హంట్ పేరుతో బస్తర్ ప్రాంతంలో సాగిస్తున్న నిర్బంధ క్యాంపెయిన్లలో భాగంగా ఇలా అనేక సార్లు జరిగింది. కేవలం బస్తర్ ప్రాంతంలోనే చూసినట్టయితే ఇక్కడ ఆపరేషన్ గ్రీన్‌హంట్ మొదలైన 2009 ఆగస్టు 10 నుండి 2010 చివరి వరకు ప్రభుత్వ సాయుధ బలగాలు కనీసం 181 మందిని (మాకు అందిన సమాచారం మేరకు పరిమితమై చెబుతున్న సంఖ్య ఇది) హత్య చేశాయి. ఇందులో 99 శాతం మంది నిరాయుధ ఆదివాసులే. వీళ్లందరినీ పట్టుకొని లేదా కనిపించగానే కాల్పులు జరిపి చంపేశారు. మహిళలపై అత్యాచారాలకు సంబంధించిన ఘటనల విస్తృతిని అర్థం చేసుకోవాలంటే ఒక లెక్క సరిపోతుంది – 2008లో బీజాపూర్ సమీపంలో కేవలం 10 గ్రామాలలో జరిపిన ఒక సర్వేలో 74 మంది మహిళలపై ప్రభుత్వ బలగాలు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డట్టుగా తేలింది. ప్రభుత్వ సాయుధ బలగాలు ఇప్పటి వరకు కాలబెట్టిన గ్రామాల సంఖ్య 700 దాటింది. ఎన్నో గ్రామాల్ని ఒక సారి కాదు, అనేక సార్లు కాలబెట్టారు. పలు లక్షల మంది ప్రజలు గ్రామాలొదిలేసి చెల్లాచెదురైపోవల్సి వచ్చింది.

పైవన్నీ ప్రత్యక్ష హింసకు సంబంధించిన కొన్ని సంఖ్యా వివరాలు. ఇంకా అనేక రెట్ల మంది ప్రజలు పరోక్షంగా ప్రభుత్వ హింసా, బీభత్సాల కారణంగా చనిపోయారు. ఈ క్రమం ఇంకా కొనసాగుతున్నది. ఈ బర్బరత్వం కారణంగా వేలాది మంది ప్రజలు గ్రామాలొదిలేసి అడవిలో బతకాల్సిన పరిస్థితికి నెట్టబడ్డారు. దాంతో వాళ్ల తిండీతిప్పలు ఒక క్రమం లేకుండా పోయి జీవితాలే అస్తవ్యస్తమైపోయాయి.

తాగేందుకు శుభ్రమైన నీళ్లు సైతం దొరకని పరిస్థితుల్లో కలుషితమైన, సురక్షితం కాని



## తాడిమెట్లపై ఖాకీ మూకల వీరంగం



తాడిమెట్లలో ఒక ఇంటిలో సగం కాలిన ధాన్యం

16వ తేదీన తాడిమెట్ల గ్రామం పశు బలగాల అమానుషత్వానికి గురైంది. దాదాపు 300 ఇండ్లున్న ఈ గ్రామంలో 207 ఇండ్లను ప్రభుత్వ బలగాలు కాలబెట్టాయి. ఈ గ్రామంలో భారీ నష్టం జరిగింది. మాడివి జోగి అనే మహిళపై ఈ పశువులు అత్యాచారానికి పాల్పడ్డారు. అంతేకాకుండా ఆమెను స్పృహ కోల్పోయే దాకా కొట్టారు. ఆమె స్పృహలోకి వచ్చిన తర్వాత చూస్తే 12 వేల రూపాయల నగదు, నగలు మాయమయ్యాయి. ఈ గ్రామంలో మొత్తం 27 మంది మహిళల్ని సర్కారీ సాయుధ బలగాలు తీవ్రంగా కొట్టాయి. దీనితో చాలా మంది మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. 12 సంవత్సరాల ఒక బాలిక కూడా తీవ్రంగా గాయపడిందంటే ఈ బీభత్సకాండ ఏ స్థాయిలో కొనసాగిందో అర్థం చేసుకోవచ్చు. ముగ్గురు పురుషుల్ని కూడా తీవ్రంగా కొట్టారు. ఈ హింసాకాండ వుదయం ఆరు గంటల నుండి ఎనిమిది గంటల దాకా సాగింది. పోతూ పోతూ ఈ గ్రామానికి చెందిన మాడివి హుంద, మాడివి ఆయిత అనే ఇద్దరు గ్రామస్తుల్ని పట్టుకెళ్లారు. ఈ రిపోర్టు రాసే దాకా వీళ్ల గురించి ఎలాంటి ఆచూకీ లేదు. వీళ్లిద్దరినీ చంపేసి వుంటారని గ్రామ ప్రజలు అనుమానిస్తున్నారు.

ఈ పాశవిక దాడులకు పాల్పడ్డ బలగాలలో కొందరిని ప్రజలు గుర్తించారు – మడ్కాం భీమ, తెల్లం అంద, వంజం దేవ, దసురు, మార, కిచ్చ నంద (కోయ కమెండో కమాండర్), కరటం దూల ఎలియాస్ సూర్య (కోయ కమెండో కమాండర్), మహిళా ఎస్‌పీవో పాయికె.

ఈ విధంగా ఆరు రోజుల పాటు ఈ అమానుష దాడి క్యాంపెయిన్ కొనసాగింది. అయితే ఇక్కడితోనే అంతా పూర్తవలేదు.

## చింతల్‌నార్ ప్రాంతంపై దిగ్బంధం

మరుసటి రోజు నుండి దోర్నపాల్, కేర్లపాల్, పోలంపల్లి, సుక్మ తదితర ప్రాంతాల్లో జమయిన సల్వా జుడుం నాయకులు, ఐజీ టీ. జాన్ లాంగ్‌కుమేర్, ఎస్ఎస్‌పీ కల్లూరి సహా పోలీసు వున్నతాధికారులు ఈ ప్రాంతంపై దిగ్బంధం విధించే పథకం రూపొందించారు. ఎందుకంటే ఎవరైనా మానవ హక్కుల కార్యకర్తలు గానీ, ప్రజాపక్షం వహించే విలేకరులు గానీ ఈ ప్రాంతంలోకి వెళ్లి నిజాల్ని బైటపెడతారని, దాంతో ప్రభుత్వం అనేక చిక్కుల నెదుర్కోవల్సి వస్తుందని వాళ్లకు భయం. అందుకే మరుసటి రోజు నుండి మీడియా వాళ్లను ఆ ప్రాంతంలోకి అడుగు పెట్టకుండా ఆపడం మొదలుపెట్టారు. ముఖ్యమంత్రి రమన్‌సింగ్, గవర్నర్ శేఖర్ దత్, డీజీపీ విశ్వరంజన్‌ల త్రయం రాయపూర్ నుండి తమ బలగాలకు స్పష్టమైన ఆదేశాల్ని జారీ చేసింది. ముఖ్యంగా ఎందరో అమాయక ఆదివాసుల రక్తం పారించిన రక్తపిపాసి ఎస్ఎస్‌పీ కల్లూరి సుక్మ ప్రాంతంలో తిష్ట వేసి 'సర్కారీ దిగ్బంధాన్ని' 'పట్టుదల'గా అమలు చేయించాడు. అందువల్లనే మార్చ్ 11 నుండి 16 వరకు సాగిన ఈ బీభత్సకాండ గురించి బైటి ప్రపంచానికి దాదాపు ఒక వారం రోజుల దాకా ఎలాంటి సమాచారం లేకుండా పోయింది. కొందరు విలేకరులు రిస్క్ తీసుకొని వేరే తోవల గుండా ప్రయాణించి ఈ గ్రామాలను పర్యటించి మార్చ్ 23న వాస్తవాల్ని వెల్లడించిన తర్వాతనే రాష్ట్రంలోని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మేల్కొంది. ఆ తర్వాత విధానసభలో దీనిపై చర్చ జరిగింది. ఇక దేశవ్యాప్తంగా ఈ అమానుష దాడికి వ్యతిరేకంగా స్పందనలు రావడం మొదలైంది. అనేక మంది ప్రజాస్వామికవాదులు, ప్రజాస్వామిక సంస్థలు, మానవహక్కుల సంఘాలు దీన్ని ఖండించాయి.



**ప్రభుత్వ-ప్రాయోజిత దిగ్బంధం - పరిపాలనాధికారులకూ తోవలు బంద్!**

## 'రూల్ ఆఫ్ లా' - ఒక క్రూర పరిహాసం!

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో 'రూల్ ఆఫ్ లా' (చట్టబద్ధ పాలన)ను నెలకొల్పడం తమ



జరుపుకుంది. ఎందుకు జరుపుకోవు మరి? మావోయిస్టుల్ని, మావోయిస్టుల పేరుతో ఆదివాసుల్ని వీలైనంత త్వరగా హతమార్చడం ఈ రెండు పెద్ద దినపత్రికల - దైనిక్ భాస్కర్, హరిభూమి - యాజమాన్యాలకు కూడా తక్షణావసరమే! రాయగఢ్ జిల్లాలోని ధరంజయ్‌గఢ్‌లో దైనిక్ భాస్కర్ గ్రూపుకు చెందిన డీబీ పవర్ లిమిటెడ్ అనే కంపెనీ ఒక బొగ్గు గనిని ప్రారంభించడం కోసం 693.32 హెక్టేర్ల భూముల్ని రైతుల నుండి స్వాధీనం చేసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నదన్న ఒక్క వుదాహరణ చాలు, వీళ్ల ప్రయోజనాలేంటో అర్థం చేసుకోవడానికి. ప్రజల ప్రతిఘటన, మావోయిస్టుల వునికి కారణంగా ఈ పత్రికల యజమానులు ఛత్తీస్‌గఢ్‌లోని చాలా ప్రాంతాల్లో మైనింగ్ కార్యకలాపాల్ని ప్రారంభించడంలో, రైతుల నుండి భూముల్ని లాక్కోవడంలో ఎన్నో ఇబ్బందులెదుర్కుంటున్నారు! బొగ్గు, విద్యుత్ రంగాలకు సంబంధించిన వీళ్ల అనేక ప్రయోజనాలు ప్రమాదంలో వున్నాయి. కాబట్టి ఇలాంటి కార్పొరేట్ ప్రభువులు నడిపే పత్రికల్లో, టీవీ ఛానెళ్లలో ఈ రకమైన రిపోర్టింగ్ పెద్దగా ఆశ్చర్యం కలిగించదు.

మొత్తంగా చూస్తే, ఈ సందర్భంగా మీడియా రిపోర్టింగ్ చాలా చెత్తగా, వికృతంగా వుండింది. నిజాల్ని తెల్సుకోవడంలో, ప్రజలపై అమలైన సర్కారీ పాశవికత గురించి రిపోర్టింగ్ చేయడంలో నిజాయితీ, సంవేదన పూర్తిగా లోపించాయి. ప్రభుత్వ సాయుధ బలగాలపై మావోయిస్టుల వైపు నుండి ఏదైనా ఎదురుదాడి జరిగితే దానికి చిలువలుపలువలల్లి, వాస్తవాల్ని మసిబూసి మారేడుకాయ చేసి టీవీ ఛానెళ్లలో, పత్రికల్లో ప్రచారం చేస్తారు. కానీ ప్రజలపై ప్రభుత్వ సాయుధ బలగాలు చేసే దౌర్జన్యాలకు, దౌష్ట్యాలకు సంబంధించిన ఏదైనా వార్త వస్తే కూడా దాన్ని వీలైనంత చిన్నగా ప్రచురిస్తారు లేదా దాన్ని పూర్తిగానే పట్టించుకోకుండా వదిలేస్తారు. దీనికి సంబంధించిన రిపోర్టింగ్ చేసే సందర్భంగా 'ఇరు పక్షాల మధ్య ప్రజలు నలిగిపోతున్నార'నే సిద్ధాంతాన్ని ప్రధానం చేస్తారు. ఇక్కడ ఏ పక్షం ఏ లక్ష్యంతో పోరాడుతున్నదనే విషయాన్ని పూర్తిగా తొక్కి పెట్టేస్తారు.

## ఆగకుండా కొనసాగుతున్న ప్రభుత్వ దురాగతం

మొదట్లోనే చెప్పినట్టుగా గ్రామాల్ని, ఇండ్లను కాల్చడం, ఆదివాసుల్ని ఊచకోత కోయడం, మహిళలపై అత్యాచారాలు, ప్రజల్ని కొట్టడం, ఇండ్లల్లో జొరబడి లూటీలకు పాల్పడడం వగైరాలకు సంబంధించిన ఇది మొదటి సందర్భం ఏమీ కాదు. చరిత్రలో తెల్లజాతి పీడకులు ఏ విధంగానైతే ఆఫ్రికా దేశాలపై దాడులు చేసి అక్కడి నల్లజాతి ప్రజల్ని చంపి, బందీలుగా పట్టుకొని బానిసలుగా మార్చుకున్నారో, అదే విధంగా నేడు సోనియా-మన్మోహన్‌సింగ్-చిదంబరం-రమన్‌సింగ్-విశ్వరంజన్ మొదలైన దోపిడీదొంగల ముఠా ఛత్తీస్‌గఢ్‌లోని గ్రామాలపై దాడులకు పాల్పడుతున్నది. స్త్రీపురుషుల్నీ, పిల్లల్నీ, వృద్ధుల్నీ బలవంతంగా ఎత్తుకెళ్లి చిత్రహింసలకు గురి

14వ తేదీన జరిగిన మావోయిస్టుల అంబుష్ గురించి ఒక పథకం ప్రకారమే పచ్చి అబద్ధాలతో ప్రచారం ప్రారంభించారు. అన్ని దినపత్రికల్లో, టీవీ ఛానెళ్లలో కోయ కమెండోల వీరత్వం, వాళ్ల ఇన్వర్టెడ్ యారో హెడ్ ఫార్మేషన్, యూబీజీఎల్‌తో చేసిన షెల్లింగ్, 35 మంది మావోయిస్టుల మృతి మొదలైన అభూత కల్పనలతో ప్రచారం జోరుగా సాగించారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టు అగ్ర నాయకులు సమావేశమయ్యారనీ, మొర్పల్లి దగ్గరలో మావోయిస్టుల ఆయుధాల కార్ఖానా వుందనీ, మావోయిస్టులు పెద్ద సభ నిర్వహించబోతున్నారనీ తమకు ముందే సమాచారం వున్నట్టుగా మీడియా ద్వారా అబద్ధపు ప్రకటనలు చేసి ఈ దమనకాండ గురించిన వాస్తవాల్ని పూర్తిగా తొక్కిపట్టారు. ఆంధ్రప్రదేశ్-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఉద్రిక్త వాతావరణం సృష్టించి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గ్రేహౌండ్స్ హంతక బలగాల్ని మోహరించారు. అబద్ధాల్లో గోబెల్స్‌ను కూడా మించిపోగల సామర్థ్యం కలిగిన డీజీపీ విశ్వరంజన్ 'మేం 35 వేర్వేరు స్థలాల్లో రక్తం మరకల్ని గమనించాం. కానీ ఈ ఎన్‌కౌంటర్‌లో ఎంత మంది మావోయిస్టులు చనిపోయారో కచ్చితంగా చెప్పలేం' (ది హిందూ, 2011 మార్చ్ 15) అని బొంకాడు. ఈ వార్తను మీడియాలో ఒక పెద్ద సెక్షన్ ఎంతగా రంగులద్ది ప్రచారం చేసిందంటే పెద్ద సంఖ్యలో మావోయిస్టులు హతమయ్యారనే 'ఉత్సాహం'లో వాళ్లు తమ పని వాస్తవాల్ని రిపోర్టు చేయడమా లేక ప్రభుత్వానికి డబ్బా కొట్టడమా అనే ఇంగితాన్ని కూడా మర్చిపోయారు. 'ఈ దాడిలో మా వైపు కేవలం ఒక కామ్రేడ్ ముచాకి గంగ అమరుడయ్యాడు' అని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) దక్షిణ రీజినల్ కమిటీ చేసిన ప్రకటనను ఈ అబద్ధాల కుప్ప కింద ఎక్కడో అడుక్కి తొక్కేశారు.

ప్రభుత్వ యంత్రాంగం వ్యాపింప జేస్తున్న అబద్ధాల్ని పాఠకులకు వడ్డించడంలో దైనిక్ భాస్కర్, హరిభూమి, ఇండియా టుడే మొదలైన మీడియా సంస్థలు ఎంతగా అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నాయంటే కనీసం తమ రిపోర్టింగ్ వైరుధ్యపూరితంగా వుందనే విషయాన్ని కూడా పట్టించుకోవడం లేదు. ఉదాహరణకు హిందీ ఇండియా టుడే తన 2011 మార్చ్ 30 సంచికలో ఐజీ లాంగ్‌కుమేర్ చెప్పాడంటూ రెండు డజన్ల మావోయిస్టులు చనిపోయారని వార్త రాసింది. మళ్లీ అదే పత్రిక 2011 ఏప్రిల్ 6 సంచికలో ఈ వార్తను మళ్లీ రాస్తూ కోయ కమెండోల చేతుల్లో 40కి పైగా మావోయిస్టులు చని పోయారని రాశారు. కానీ ఈ వార్త ఇంకా రూఢి కాలేదనే మాట మాత్రం ఎక్కడా రాయలేదు. హిందీ దినపత్రిక దైనిక్ భాస్కర్ మార్చ్ 19వ తేదీన పండుగ సంబరాన్ని ప్రదర్శిస్తూ 'మావోయిస్టులు తమ 37 మంది సహచరుల శవాల్ని కాలబెట్టార'ని, 'మరో 15 మంది మావోయిస్టులు తీవ్రంగా, 21 మంది మావోయిస్టులు స్వల్పంగా గాయపడ్డార'ని రాసింది. హిందీ దినపత్రిక హరిభూమి 35 నుండి 40 మంది మావోయిస్టులు చని పోయారనే అబద్ధపు వార్తను పతాక శీర్షికల్తో రాసి దాదాపు పండుగే



లక్ష్యమని చిదంబరం తదితర నాయకులు తరచుగా అనడం మనం వింటుంటాం. ఎందుకంటే వాళ్లు చెప్పే ప్రకారం మావోయిస్టుల కారణంగా పరిపాలనా యంత్రాంగం నిష్క్రియమై పోయిందట. 'రూల్ ఆఫ్ లా' అంటే వాళ్ల అర్థం ఒక సారి ఎన్నికైన తర్వాత ప్రభుత్వం చట్టం పేరుతో ఏమైనా చెయ్యగలుగుతుంది. ఇందులో ఎలాంటి అడ్డంకి వుండకూడదు. వుదాహరణకు, అది ప్రభుత్వ భూములని చెప్పి వేల, లక్షల ఎకరాల భూముల్ని బడా కంపెనీలకూ, శిక్షణా కేంద్రాల, ఎయిర్‌బేస్‌ల, కంటోన్మెంట్ నిర్మాణం పేరుతో సైన్యానికీ, పోలీసు-అర్ధసైనిక బలగాలకూ ఇచ్చేస్తుంది. దీనికి ఎవరూ అడ్డు చెప్పగూడదు!

ఈ బీభత్సకాండ గురించి దినపత్రికలలో వార్తలు ప్రచురితమై అసెంబ్లీలో చర్చ జరిగిన తర్వాత దంతెవాడ కలెక్టర్, బస్తర్ డివిజనల్ కమిషనర్ మార్చ్ 24న 'సహాయ' సామగ్రిని తీసుకొని చింతల్‌నార్ ప్రాంతానికి వెళ్లాలని ప్రయత్నించగా కేవలం 25 మంది ఎస్పీవోల గుంపు వాళ్లను పోలెంపల్లి దగ్గర ఆపేసింది. చింతల్‌నార్ ప్రాంతంలో ప్రభుత్వ బలగాలు సాగించిన పాశవిక దాడులపై సర్వత్రా నిరసనలు, విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడం కోసమే కలెక్టర్, డివిజనల్ కమిషనర్‌లు చేపట్టిన ఈ సోకాల్డ్ సహాయ కార్యక్రమాల వుద్దేశ్యమనేది తేటతెల్లమే. ఇందులో భాగంగానే వాళ్లు ఈ బీభత్సకాండకు 'అగ్నికాండ' అని పేరు పెట్టి చాలా జాగ్రత్తగా ఎంచుకున్న మాటలలో 'ఇండ్లకు నిప్పు పెట్టింది మావోయిస్టులా లేక పోలీసులా అనే విషయంపై మేం విచారణ జరిపిస్తాం' అని అన్నారు. ఒక వైపు స్థానిక ప్రజలు, విలేకరులు, ఆఖరుకు ప్రజా ప్రతినిధులమని చెప్పుకునే వాళ్లు కూడా సర్కారీ సాయుధ బలగాలే ఈ గ్రామాల్లో ఇండ్లకు నిప్పు పెట్టాయని గొంతు చించుకుని అరుస్తున్నా, 'నిజాయితీ గల', 'కర్తవ్యపరాయణులైన' ఈ పరిపాలనాధికారులు ఈ దహనకాండకు పాల్పడింది మావోయిస్టులా లేక ప్రభుత్వ బలగాలా అని తేల్చుకోలేకపోవడం ఎంత విచిత్రం! సరే, కలెక్టర్, డివిజనల్ కమిషనర్‌లతో విలేకరులు, తదితర మీడియావాళ్లు కూడా వున్నారు. యూనిసెఫ్ వాళ్ల వాహనం కూడా వుండింది. వీళ్ల కాన్వాయ్‌ను ఆపేసి 'మావోయిస్టులకూ, పోలీసులకూ మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయి, ముందుకు పోవడం ప్రమాదం' అని చెప్పి నిలిపివేశారు. సరిగ్గా అదే సమయంలో దూరం నుండి తూటాల శబ్దాలు, పేలుళ్ల శబ్దాలు వినిపించాయి కూడా! ఎస్ఎస్పీ కల్లూరి ముందుగానే తన బలగాలకు ఆదేశాలిచ్చి ఈ 'ఎదురుకాల్పుల' ఏర్పాటు చేశాడన్న విషయం ఆ తర్వాత విలేకరులకు స్పష్టంగానే అర్థమైంది. బైటి నుండి ఎవరినీ ఈ ప్రాంతంలోకి ప్రవేశించకుండా చేయడం కోసమే ఈ కుట్ర. అయినప్పటికీ వీళ్లు ముందుకు సాగడానికి ప్రయత్నించగా ఎస్పీవోలు మొత్తం కాన్వాయ్‌ను నిలిపివేసి డ్రైవర్లను కొట్టారు. సహాయ సామగ్రిని దోచుకున్నారు. ఈ కాన్వాయ్‌తో ప్రయాణిస్తున్న విలేకరులతో దురుసుగా ప్రవర్తించారు. ప్రభుత్వం తన ఫాసిస్టు స్వభావాన్ని స్పష్టంగా ప్రదర్శిస్తూ తన స్వంత

పరిపాలనాధికారులనూ, వాళ్లు తీసుకెళ్తున్న సహాయ సామగ్రినీ కూడా ఆపేసింది. ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్‌నార్ ప్రాంతంలో చట్టం, పరిపాలన అని చెప్పుకునే రెండు విభాగాల మధ్య తలెత్తిన ఘర్షణ ఒక క్రూర పరిహాసంగా రుజువైంది.

మార్చ్ 26న సామాజిక కార్యకర్త స్వామి అగ్నివేశ్, ఆర్ట్ ఆఫ్ లివింగ్‌కు చెందిన రవిశంకర్ తదితరులు ఈ గ్రామాల్ని పర్యటించాలని ప్రయత్నించగా వాళ్లను కూడా దోర్నపాల్ దాటి పోనివ్వకుండా అడ్డుకున్నారు. 'అసంతృప్తితో వున్న ఆదివాసుల' పేరుతో వాళ్లను ఆపేసి వాళ్లపై కోడిగుడ్లు విసిరారు. అగ్నివేశ్ ప్రయాణిస్తున్న ఒక పోలీసు అధికారి వాహనంపై రాళ్లు రువ్వారు. రాయపూర్ నుండి ప్రభుత్వ అనుమతి తీసుకొని, ముఖ్యమంత్రితో చర్చించి వచ్చినప్పటికీ స్వామి అగ్నివేశ్‌ను రెండు సార్లు ఇలా అడ్డుకున్నారు. ఫిబ్రవరి 11న నారాయణపూర్ జిల్లాలో మావోయిస్టు గెరిల్లాలు పట్టుకున్న ఐదుగురు పోలీసుల విడుదల సందర్భంగా రమన్‌సింగ్ ఇదే స్వామి అగ్నివేశ్‌కు కృతజ్ఞతలు చెప్పుకున్నాడు. ఆయన చేసిన ప్రయత్నాలను ప్రశంసించాడు. కానీ ఆయన పోలీసుల పాశవికతను ప్రత్యక్షంగా చూడడానికి ప్రయత్నించడం మాత్రం ప్రభుత్వానికి ఏ మాత్రం నచ్చలేదు. పైగా, ఛత్తీస్‌గఢ్ హోంమంత్రి ననకీరాం కంవర్, స్వామి అగ్నివేశ్‌ను 'మావోయిస్టు'గా ప్రకటించి ఆయనపై తలా తోకా లేని ఆరోపణలు చేశాడు.

మార్చ్ 28న జిల్లా కలెక్టర్ ఆదేశంపై దోర్నపాల్ డిప్యూటీ తహసీల్దార్ విజేంద్ర పాటిల్ ఈ మూడు గ్రామాలకు సహాయ సామగ్రిని తీసుకెళ్లడానికి ప్రయత్నించగా ఆయన్ని కూడా ఆపేశారు. పోలెంపల్లి దగ్గర రోడ్డుపై కల్పించిన అడ్డంకుల్ని తొలగించేందుకు ప్రయత్నించిన ఒక ఏఎస్ఐని ఒక మామూలు ఎస్‌పీవో అడ్డుకున్నాడు!

మార్చ్ 29న కాంగ్రెస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేల బృందం ఈ గ్రామాల్ని పర్యటించే ప్రయత్నం చేయగా వాళ్లను కూడా ఈ గుంపులే అడ్డుకున్నాయి. వాళ్లతో పాటు ప్రయాణిస్తున్న ఐజీ లాంగ్‌కుమేర్ ఈ గూండాల్ని చెదరగొట్టడానికి ప్రయత్నించకుండా ఎమ్మెల్యేలనే ముందుకు వెళ్లవద్దని ఆపేశాడు. తాను స్వయంగా శిక్షణ ఇప్పించి, డబ్బులిచ్చి, పెంచి పోషించి, ఇనాములిచ్చిన గూండాలను ఈ ఐజీ కనీసం తోవకు అడ్డం రావద్దని కూడా ఆదేశించలేకపోయాడు! దీనిలోని అంతరార్థమేమిటో స్పష్టమే!

ఈ విధంగా మొత్తం ఐదు సార్లు బైటి నుండి రావడానికి ప్రయత్నించిన వేర్వేరు బృందాలను చింతల్‌నార్ ప్రాంతంలో అడుగుపెట్టనివ్వకుండా ఆపేశారు. ఏప్రిల్ 2న రమన్‌సింగ్ గవర్నర్ శేఖర్ దత్, డీజీపీ విశ్వరంజన్‌లతో కలిసి ఈ ప్రాంత పర్యటనకు వచ్చాడు. ఆయన వెంట వందలాది కోయ కమెండోలు, ఎస్‌పీవోలు, కోబ్రా కమెండోలు కూడా వచ్చారు. ఎవరి పైనైతే ఈ అమానుష హింసాకాండకు పాల్పడ్డారన్న ఆరోపణలున్నాయో సరిగ్గా వాళ్లే మళ్లీ వచ్చారన్న



మాట! ఎవరైతే రాయపూర్‌లో కూర్చుని ఈ బీభత్సకాండను అమలు చేయించారో సరిగ్గా వాళ్లకే ఈ ప్రాంతంలో అడుగు పెట్టే 'అనుమతి' వుంటుందన్న మాట! ఏ సామాజిక కార్యకర్తకూ వుండదు, మరే మానవహక్కుల నేతకూ వుండదు! ఒక వైపు రమన్‌సింగ్ తన పనిలో వుండగా మరో వైపు 'రక్షక' భటులు తాడిమెట్ల గ్రామానికే చెందిన మరో గూడెంలో ముందుగా నిర్ణయించుకున్న ప్రకారమే 20 ఇళ్లను దోచుకొని, ఒక మహిళపై అత్యాచారానికి పాల్పడి తమ 'పని' తాము పూర్తి చేసుకున్నారు. దీన్ని బట్టి ఎస్‌పీవో, సల్వాజుడుం లేదా 'అసంతృప్తితో వున్న ఆదివాసుల' పేరుతో ఇక్కడ చేపట్టిన 'నిరసన' కార్యక్రమాలకు గానీ, ప్రజాస్వామిక వాదులపైనా, ప్రజా శ్రేయస్సును కోరే పత్రికా విలేకరులపై పాల్పడ్డ దాడులకు గానీ 'స్క్రీన్ ప్లే' రచించింది రాయపూర్ పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లోననే విషయం మరింత బాగా అర్థం చేసుకోవచ్చు.

ప్రజల నుండి, ప్రజాస్వామికవాదుల నుండి వచ్చిన తీవ్ర నిరసన, కల్లూరిని శిక్షించాలంటూ వస్తున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దంతెవాడ ఎస్ఎస్‌పీ కల్లూరిని ట్రాన్స్‌ఫర్ చేస్తూ డీఐజీగా ప్రమోషన్ ఇచ్చింది!! నిజానికి కల్లూరి ఈ బీభత్సకాండకు పాల్పడింది కూడా 2011 ఏప్రిల్ 6 వరకు ఎలాగైనా డీఐజీ పదవిని మళ్లీ చేజిక్కించుకోవాలనే దురాశతోనే. (గత సంవత్సరం ఏప్రిల్ 6న 76 మంది సీఆర్‌పీఎఫ్ బలగాల మరణానికి దారి తీసిన ఆంబుష్ జరిగిన తర్వాత కల్లూరిని డీఐజీ పదవి నుండి తొలగించి ఎస్ఎస్‌పీగా నియమించారు.) కల్లూరితో పాటుగా కలెక్టర్ ఆర్. ప్రసన్నను కూడా ట్రాన్స్‌ఫర్ చేశారు. ఎందుకంటే చింతల్‌నార్ ప్రాంతంలో సహాయ సామగ్రి తీసుకెళ్లడానికి ప్రయత్నించి, విచారణకు ఆదేశించడం ద్వారా ప్రభుత్వానికి ఆయన ఏదో మేరకు 'అసౌకర్యం' కలిగించాడు కాబట్టి. ఈ పాశవిక చర్యలకు పాల్పడ్డ ఏ ఒక్క నేరస్తుడిని అరెస్టు చేయడం గానీ, వాళ్లపై కేసులు నమోదు చేయడం గానీ చెయ్యలేదు. ఈ బీభత్సకాండలో పాల్గొన్న కిచ్చ నంద, సూర్య, మర్కాం భీమ, తెల్లం అంద, మార, వంజం దేవ మొదలైన హంతకులకు వ్యతిరేకంగా ఎంతో మంది ప్రజలు వాంగ్మూలాలిచ్చారు. వాళ్లను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కానీ దాన్ని పట్టించుకునే వాళ్లెవ్వరు? చాలా మంది కోయ కమెండోలపై అరెస్టు వారంటులు జారీ కాగా, వాళ్లు 'పరారీ'లో వున్న వాళ్లుగా ప్రభుత్వమే ప్రకటిస్తూ, మళ్లీ వాళ్లకే ప్రతి నెలా క్రమం తప్పకుండా వేతనాలు కూడా చెల్లిస్తున్నది. వాళ్లే బస్తర్ గ్రామాల్లో ప్రతి నిత్యం బీభత్సకరమైన దాడుల్లో ఎలాంటి అడ్డూ లేకుండా పాల్గొంటున్నారు. ఇదే సోనియా-మన్మోహన్‌సింగ్-చిదంబరం ముఠా, రమన్‌సింగ్‌లు, విశ్వరంజన్‌లు చెవులు చిల్లులు పడేలా అరిచే 'రూల్ ఆఫ్ లా'!

## దుష్ప్రచార దుమారం - కార్పొరేట్ మీడియా పాత్ర

ఈ పాశవిక దమనకాండను పూర్తిగా కప్పి పెడ్తూ డీజీపీ విశ్వరంజన్, ఐజీ లాంగ్‌కుమేర్‌లు